# సాక్షి సిద్దిపేట

శుక్రవారం । 20 । అక్టోబర్ । 2023








కలెక్టరేట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు, (ఇన్‌సెట్‌లో) బతుకమ్మతో అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

## న్యూస్‌రీల్

### అర్ధనారీశ్వరి నమోస్తుతే..



కన్యకా పరమేశ్వరి ఆలయంలో అర్ధనారీశ్వరి రూపంలో అమ్మవారు

**ప్రశాంత్‌నగర్(సిద్దిపేట):** దేవిశరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా గురువారం అమ్మవారు అర్ధ నారీశ్వరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లాలోని అన్ని ఆలయాలలో, అమ్మవారి మండపాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భజనలు, భక్తిగేయాలతో పరిసర ప్రాంతాలన్నీ మారుమోగాయి.

### పోక్సో కేసులో ఏడేళ్ల జైలు శిక్ష

**మద్దూరు(హుస్నాబాద్):** పోక్సో కేసులో నేరస్తు డికి ఏడేళ్ల కఠిన కారాగారశిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి గురువారం తీర్పు చెప్పారు. దూళ్మిట్ట మండలం బైరాన్‌పల్లికి చెందిన జన్ను రమేశ్ 2022లో ఏడేళ్ల పాపపై అసభ్యంగా ప్రవ ర్తించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అప్పటి ఎస్‌ఐ నేరస్తుడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు. విచా రణ అనంతరం రమేశ్‌పై నేరం రుజువు కావ డంతో శిక్ష ఖరారు చేశారు.

### అసమ్మతి సమావేశాలతో సంబంధం లేదు

**జెడ్పీ మాజీ చైర్మన్ లక్ష్మీకాంతారావు**

**గజ్వేల్:** నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ అసమ్మతి నేతల సమావేశాలతో తనకు సం బంధం లేదని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మీకాంతా రావు స్పష్టం చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అసమ్మతి నేతల వెనుక తాను ఉన్నట్లు కొందరు దుష్ప్ర చారం చేస్తున్నారని, దీనిని సహించేది లేద న్నారు. ఒకరిద్దరు ప్రయోజనాల కోసం అసమ్మతి సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పటిష్టత కోసం అహర్నిశలు పనిచేస్తున్నానని, లేనిపో ట నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు.

### మద్యం స్వాధీనం

**సిద్దిపేటఅర్బన్:** అనుమతి లేకుండా అక్రమం గా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు సిద్దిపేట త్రీటౌన్ ఎస్‌ఐ మధుసూదన్ తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాలలో గౌతమి, ఎల్లుప ల్లిలో సత్తయ్య తమ హోటళ్లలో మద్యం విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో గురువారం దాడి చేసి మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. బక్రిచెప్యాలలో రూ.4,830, ఎల్లుప ల్లిలో రూ.2,140 విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.



శాకాంబరి బతుకమ్మ

### బతుకమ్మ ఆడగా.. మనసు మురవగా..

పూల సంబరం అంబరాన్ని తాకింది. బతుకమ్మ ఉత్సవాలు ఆరో రోజు జిల్లా వ్యాప్తంగా వైభవంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం కలెక్టరేట్‌లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులు బతుకమ్మలను అందంగా తయారు చేసి ఆడిపాడారు. భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఓటు హక్కు వినియోగం వంటి కార్డులను ప్రదర్శిం చారు. అనంతరం సమీపంలోని జలాశయంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



కోలాటం ఆడుతున్న సీపీ శ్వేత, కలెక్టర్ సతీమణి, ఉద్యోగులు



కలెక్టరేట్‌లో బతుకమ్మల సందడి

# ఎన్నికల సమరం.. ఏర్పాట్లు ముమ్మరం

- అధికార యంత్రాంగం బిజీ
- జిల్లాలో 1,151 పోలింగ్ కేంద్రాలు
- 5,526 సిబ్బంది నియామకం!
- ఎన్నికల నిర్వహణపై త్వరలో శిక్షణ

**సిబ్బంది నియామకం ఇలా..**

| నియోజకవర్గం | పీఓ | ఏపీఓ | ఓపీఓ | మొత్తం | పోలింగ్ కేంద్రాలు |
|---|---|---|---|---|---|
| హుస్నాబాద్ | 365 | 365 | 730 | 1,460 | 304 |
| సిద్దిపేట | 328 | 328 | 655 | 1,311 | 273 |
| దుబ్బాక | 304 | 304 | 607 | 1,215 | 253 |
| గజ్వేల్ | 385 | 385 | 770 | 1,540 | 321 |
| మొత్తం | 1,382 | 1,382 | 2,762 | 5,526 | 1,151 |

**అధికారులకు శిక్షణ ఇస్తాం**

పోలింగ్ నిర్వహణపై పీఓ, ఏపీఓ, ఇతర పోలింగ్ సిబ్బందికి త్వరలో శిక్షణ ఇస్తాం. ఆయా నియోజకవర్గాల వారీగా ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. సిబ్బంది అందరికీ త్వరలో సమా చారం అందిస్తాం.

– దేవకిదేవి, డీపీఓ

**సాక్షి, సిద్దిపేట:** అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేయడంతో అధికార యంత్రాంగం పోలింగ్ ఏర్పాట్లలో తలమునకల వుతోంది. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిం చారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్స్, వీడియో సర్వేలెన్స్ టీంలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఎన్నికల, అసిస్టెం ట్ రిటర్నింగ్ అధికారులను నియమించారు. పోలిం గ్ నిర్వహణకు అవసరమయ్యే వివిధ శాఖల ఉద్యో గుల సమాచారం సేకరించి వివరాలను ఎన్నికల సంఘం పోర్టల్‌లో నిక్షిప్తం చేసే పనిలో నిమగ్న మయ్యారు. జిల్లాలో మొతతం 5,526 మంది సిబ్బంది అవసరమని గుర్తించారు.

**పెరిగిన పోలింగ్ కేంద్రాల సంఖ్య**

నవంబరు 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 30వ తేదీన పోలింగ్ నిర్వహించేలా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల కోసం ఓటర్ల తుది జాబితాను ఈనెల 4న విడుదల చేయగా, కొత్త ఓటర్ల నమో దుకు ఈనెల 31వ తేదీ వరకు అవకాశం కల్పిం చారు. జిల్లా పరిధిలో హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 1,151 పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో



ఎన్నికల సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

జిల్లా వ్యాప్తంగా 1,132 పోలింగ్ కేంద్రాలుండగా ఈ సారి 19 కేంద్రాలు పెరిగి 1,151కు చేరాయి.

**ఎన్నికల విధుల్లో..**

జిల్లాలో 1,151 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఒక్కో కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు ఇతర పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. జిల్లాలో పోలింగ్ నిర్వహణకు 4,604 మంది సిబ్బంది అవసరం కాగా, వీరికి అదనంగా మరో 20 శాతం మంది సిబ్బందిని రిజర్వులో ఉంచనున్నారు. విధులు నిర్వహించే 4,604 మందితో పాటు రిజర్వు ఉండే 922 మందితో కలిపి మొత్తం 5,526 మంది పోలిం గ్ విధుల్లో భాగస్వాములు కానున్నారు.

ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం ఎంత మం ది సిబ్బంది అవసరమవుతారనే వివరాలు గతం లోనే సేకరించారు. మళ్లీ శాఖల వారీగా వివరాలను సేకరించి ఎన్నికల పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల వారీగా పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే ఈ సారి పోస్టల్ బ్యాలె ట్ అందించేందుకు పలు నిబంధనలు పెట్టారు.

# ప్రకృతికి ప్రతిరూపం బతుకమ్మ



బతుకమ్మలతో కలెక్టర్ దంపతులు

- కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్
- కలెక్టరేట్‌లో అధికారికంగా సంబరాలు
- ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా అధికారులు, సిబ్బంది

**సిద్దిపేటరూరల్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు బతుకమ్మ పండుగ ప్రతీక, ప్రకృతికి ప్రతి రూపమని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారికంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఉత్సవంలో వం దలాదిమంది మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చి ఆడి పాడారు. ముందుగా కలెక్టర్ దంపతులు, అదనపు కలెక్టర్లు పూజ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ నేను 2011లో తెలంగాణాకు వచ్చానని, వచ్చిన మూడేళ్ల తర్వాత ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింద న్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడి సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని అన్నారు. దేవుళ్లను పూజించడం వల్ల ప్రశాంతంగా ఏర్పడు తుందన్నారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీపీ శ్వేతా మాట్లాడుతూ రోజూ ఉద్యోగ బాధ్యతలతో గంభీరంగా ఉండే మహిళా ఉద్యోగుల ముఖాల్లో నేడు సంతోషం కనపడుతోందన్నారు. బతుకమ్మ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ మాట్లాడుతూ బతుకమ్మలు, మహిళలతో కలెక్ట రేట్ ప్రాంగణం శోభాయమానంగా ఉందన్నారు. బతుకమ్మ అంటే ఒక శక్తి అని, శక్తిని పూల ద్వారా పూజిస్తూ పండుగ జరుపుకుంటున్నామన్నారు. కలెక్టర్ కూతురు పద్మజ పాడిన బతుకమ్మ పాటకు, చిన్నారులు చేసిన నత్యాలు ఈ ఉత్సవాలకు హైలెట్‌గా నిలిచాయి. సంబరాలలో డీఆర్‌ఓ నాగరాజమ్మ, డీపీఓ దేవకీదేవి, బీసీ సంక్షేమ అధికారి సరోజ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా వరిధాన్యం కొనుగోళ్లు

- 420 కేంద్రాలలో సేకరణ
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి
- అధికారులు, మిల్లర్లతో సన్నాహక సమావేశం

**సిద్దిపేటరూరల్:** వానాకాలం సీజన్‌లో వరి ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి ఇబ్బం దులు ఏర్పడకుండా సాఫీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదే శించారు. గురువారం కలెక్టరేట్‌లో ధాన్యం సేకర ణపై సంబంధిత అధికారులతో, మిల్లర్ల ప్రతినిధు లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. శ్రీని వాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా సేకరణ జర గాలన్నారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాలన్నారు. వానాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా సుమారు 3.78 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని తెలిపారు. 9,57,375 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. జిల్లాలో 420 కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో త్వరగా కేం ద్రాలు ప్రారంభించాలన్నారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్లు, వేయింగ్ స్కేల్, తేమమీటర్ , టార్పాలిన్లు కచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు. అలాగే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులను సమకూర్చాలని సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. సేకరిం చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించా లన్నారు. .సమావేశంలో మేనేజర్ హరీశ్, పౌరసర ఫరాల అధికారి తనూజ, డీఆర్‌డీఓ జయదేవ్, డీఏఓ శివ ప్రసాద్, రవాణా అధికారి జనార్దన్‌రెడ్డి , మార్కెటింగ్ అధికారి నాగరాజు, మెప్మా అధికారి హన్మంత రెడ్డి, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుత్ దీపాల వెలుగుల్లో వర్గల్ సరస్వతి ఆలయం

## దేదీప్యమానం..

విద్యుత్ దివ్వెల వరుసలతో వర్గల్ క్షేత్రం కాంతులీ నుతోంది. సరస్వతి మాత కొలువైన శంభునికొండ రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగులతో దేదీప్య మానమైంది. దేవీ శరన్నవరాత్రోత్సవాలలో ప్రధాన మైన మూలా నక్షత్ర మహోత్సవానికి సుందరంగా రూపుదిద్దుకుంది. శుక్రవారం ఈ మహోత్సవ వేళ అమ్మవారు సరస్వతీదేవిగా నిజరూప దర్శనమి స్తారు. పీఠాధిపతులు మాధవానంద సరస్వతి, విద్యాశంకర భారతి స్వామి తదితర ప్రముఖులు హాజరు కానున్నారు. రోజంతా విశేష పూజా కార్యక్ర మాలు, చిన్నారుల అక్షరాభ్యాసాలు జరుగుతాయి. ఇందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖరశర్మ సిద్ధాంతి తెలిపారు.

– వర్గల్(గజ్వేల్)

# దుబ్బాక గడ్డ.. బీఆర్‌ఎస్ అడ్డా

- రఘునందన్‌రావుకు గుణపాఠం తప్పదు
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి స్పష్టీకరణ
- బీజేపీ సీనియర్ నేత బీఆర్‌ఎస్‌లో చేరిక

**దుబ్బాకటౌన్:** దుబ్బాక గడ్డ.. బీఆర్‌ఎస్ అడ్డా అని, ఎవరెన్ని నాటకాలాడినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరి ధిలోని చేర్వాపూర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మూర్తి కరుణాకర్‌రెడ్డి ఎంపీ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎంపీ మాట్లాడుతూ దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలుపు కోసం రఘునందన్‌రావు ఎన్ని డ్రామాలు ఆడారో ప్రజలకు తెలుసునన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీనన్నా అమలు చేసిన దాఖలాలు లేవని, నయాపైస తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి చేసిం ది లేదన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్ర మంలో సిద్దిపేట ఏఎంసీ చైర్మన్ మచ్చ వేణుగోపా ల్‌రెడ్డి, దరిపల్లి శ్రీనివాస్, భాస్కర్ ఉన్నారు.



ఎంపీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నేత

# మా ఊరికి మీరేం చేశారు?



మంచినీళ్లబండ గ్రామంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను అడ్డుకొని నిలదీస్తున్న గ్రామస్తులు

- ఎమ్మెల్యేను నిలదీసిన మంచినీళ్లబండ గ్రామస్తులు
- రోడ్లు లేవని, రేషన్ కార్డులు, డబుల్‌బెడ్రూంలు రాలేదని మండిపాటు

**అక్కన్నపేట(హుస్నాబాద్):** బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను అక్కన్నపేట మండలం మంచినీళ్లబండ గ్రామస్తులు అడ్డుకొని నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచినీళ్లబండ గ్రామానికి గురువారం వెళ్తుండగా గ్రామస్తులు, యువకులు గ్రామంలోకి రాకుండా అడ్డుకొని నిర సన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవే ర్చలేదన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బొడ్రాయికి ఇస్తానన్న ఆర్థిక సాయం ఇవ్వలేదని మండిపడ్డారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్లు, ఏకగ్రీవం డబ్బులు రాలేదని ప్రశ్నించారు. గ్రామప రిధిలోని యాటకాళ్లపల్లికి కనీసం రోడ్డు సౌకర్యం లేదని, అధ్వానంగా ఉన్న రోడ్డుతో అంబులెన్స్ కూడా రావట్లేదని పలువురు యువకులు వాపో యారు. అనంతరం ప్రచారానికి వెళ్లిన కేశవాపూ ర్‌లో రేషన్‌కార్డులు, దళితబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు రాలేవని పలువురు మహిళలు ప్రశ్నించారు. గొల్లపల్లిలో రెండో విడత కింద గొర్రెల పంపిణీ ఇం కెప్పుడు వస్తాయని, అసలు వస్తాయా..?రావా? అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు.

**అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి**

ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారం భించారు. అక్కన్నపేట మండలం మంచినీళ్లబండ గ్రామం నుంచి కేశవాపూర్, గొల్లపల్లి, మల్లంపల్లి, మోత్కులపల్లి, పెద్దతండా, చౌటపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఆశీ ర్వదించాలని కోరారు. అభివృద్ధి వివరిస్తూ ముద్రిం చిన కరపత్రాన్ని ఓటర్లకు అందజేశారు. కార్య క్రమంలో ఎంపీపీ మాలోతు లక్ష్మి జెడ్పీటీసీ సభ్యులు భూక్య మంగ, పార్టీ మండలాధ్యక్షుడు సాంబరాజు, మాజీ జెడ్పీటీసీ భీలునాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం


గ్యాదరి బాలమల్లుకు స్వాగతం పలుకుతున్న నాయకులు

దుబ్బాకటౌన్: తెలంగాణ ప్రజలు బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మరని మూడోసారి బీఆర్ఎస్‌నే అధికారంలోకి తెస్తారని టీఎస్ఐఐసీ చైర్మన్, దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి గ్యాదరి బాలమల్లు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి గెలిచిన రఘునందన్ రావు ఒక్కటి కూడ నెరవేర్చలేదని ఆరోపించారు. ఆయన టీవీల ఎదుట కూర్చొని మాట్లాడటం తప్ప కేంద్రం నుంచి పైసా తేలేదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దుబ్బాకలో ఎంపీ, బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

### బీఆర్ఎస్ హయాంలో ఆలయాల అభివృద్ధి


అమ్మవారిని దర్శించుకున్న బండ ప్రకాష్

ములుగు(గజ్వేల్): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దేవాలయాలు అభివృద్ధి చెందినట్లు శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ సభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ పేర్కొన్నారు. మండలం పరిధి బండమైలారంలో గురువారం నిర్వహించిన పెద్దమ్మతల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పురాతన ఆలయాల అభివృద్ధి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోలన్నారు. కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, శ్రీనివాస్, జగన్, భాస్కర్, రవి, నర్సింలు, కృష్ణగౌడ్, వెంకటేష్, మధు పాల్గొన్నారు.

### బట్టలు ఉతకడానికి వెళ్లి...

దుబ్బాకరూరల్: బట్టలు ఉతకడానికి వెళ్లి చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్ననిజాంపేట గ్రామంలో జరిగింది. ఎస్ఐ భువనేశ్వర్‌రావు తెలిపిన వివరాలు. చిన్ననిజాంపేటకు చెందిన శేర్ల కనకవ్వ(43)ను మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మండలం మల్కాజిగిరి చెందిన చిట్యాల రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె పదేళ్ల నుంచి తల్లిగారి ఇంటి వద్దే ఉంటుంది. బుధవారం సాయంత్రం గ్రామ శివారులోని చాకలివాని కుంట వద్ద బట్టలు ఉతకడానికి వెళ్లి కాలు జారి అందులో పడి మృతిచెందింది. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



# నువ్వా..నేనా!

జహీరాబాద్‌లో పోటాపోటీగా ప్రచారం

- గ్రామాలను చుట్టేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్
- ప్రచారంలో ప్రత్యర్థుల లోపాలను ఎండగట్టే ప్రయత్నం


మాణిక్‌రావు




చంద్రశేఖర్


జహీరాబాద్: జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల హడావుడి మొదలైంది. మొదట్లో బీఆర్ఎస్ ప్రచారంలో కొంత వెనుకబడిన ప్పటికీ ఎట్టకేలకు స్పీడ్ పెంచింది. ఆ పార్టీ టికెట్ దక్కించుకున్న ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు లోపాలను, నాయకుల అలకలను చక్కదిద్దుకుని ప్రచారానికి ఊపు తెచ్చారు. బుధవారం జహీరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించగా, గురువారం కోహీర్ మండలంలోని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్లు, గృహలక్ష్మి పథకాల విషయమై ప్రశ్నిస్తున్నారు. వాటికి తగిన సమాధానం చెబుతూ.. సమస్యలను తప్పక పరిష్కరిస్తానని హామీలు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి దొరక్క పక్క జిల్లా నుంచి తెచ్చుకుని పోటీకి నిలిపిందని ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని ఓటర్లను హెచ్చరిస్తున్నారు. మాణిక్‌రావు వెంట బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి దేవిప్రసాద్, ఐడీసీ చైర్మన్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, ఉమ్మడి మెదక్‌జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్‌లతో పాటు ముఖ్య నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రచారంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

**పట్టు సడలకుండా కాంగ్రెస్ ప్రచారం**

ప్రచారంలో పట్టు సడలకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే న్యాల్‌కల్, జహీరాబాద్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో ప్రచారం పూర్తి చేసుకుని ఝరాసంగం మండలంలో కొనసాగిస్తున్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ కంటే ఆయన ముందున్నారు. పార్టీ శ్రేణులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి ప్రచారంలో భాగస్వాములను చేస్తున్నారు. పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి ఎస్.ఉజ్వల్‌రెడ్డితో పాటు ఆయా మండలాల పార్టీ ముఖ్యనేతలను ప్రచారంలో తన వెంట తిప్పుకుంటున్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, రైతులను, కార్మికులకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. గత ఏప్రిల్‌లో కురిసిన వడగళ్ల వర్షానికి భారీగా పంట నష్టం జరిగినా పరిహారం ఇప్పించకుండా బీఆర్ఎస్ నేతలు చేతులు దులుపుకుని రైతులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. చెరకు రైతుల సమస్యలు కూడా పరిష్కరించడం లేదని ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇలా అనేక సమస్యలను గాలికి వదిలేసిందని, తిరిగి బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నవారవుతారని ప్రజలకు వివరిస్తున్నారు. తాను పక్కా స్థానికుడినే అని, ఓటమి భయంతోనే బీఆర్ఎస్ కావాలని దుష్ప్రచారం చేస్తోందని చంద్రశేఖర్ విమర్శిస్తున్నారు.

**అసమ్మతి నేతలకు గాలం**

అసమ్మతి నేతలను తమ వైపు తిప్పుకునేందుకు ఆయా పార్టీలు పాచికలు వేస్తున్నాయి. కిందిస్థాయి నేతలకు గాలం వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్థాయి ముఖ్య నేతలను తమ పార్టీల్లో చేర్చుకునేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే జహీరాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళీకృష్ణాగౌడ్‌ను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఝరాసంగం జెడ్పీటీసీ వినీల నరేష్‌ను కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. వినీల భర్త నరేష్ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించి భంగపడ్డారు. అధిష్ఠానం మాత్రం మాజీ మంత్రి చంద్రశేఖర్ వైపే మొగ్గు చూపింది.



## ● అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు


మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

రాయపోలు/మిరుదొడ్డి(దుబ్బాక): మూడేళ్లలో ఎన్నో సమస్యలు పరిష్కరించానని, తనను మరో మారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మండలంలోని రాంసాగర్, ముంగీసపల్లి, వీరానగర్ తదితర గ్రామాలలో గురువారం ఆయన ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, తొమ్మిదేళ్లలో తెలంగాణను అప్పుల పాలు చేశారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. అదే విధంగా అదేవిధంగా అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ మండల నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు మల్లన్నగారి భిక్షపతి, మాదాసు వెంకట్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, చెన్నగౌని వెంకటేశ్‌గౌడ్, రాజాగౌడ్, సత్యపాల్ రెడ్డి, రాజిరెడ్డి రమేష్ ఉన్నారు.

## ● కాంగ్రెసోళ్ల మాటలు నమ్మొద్దు

ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు


సేడెగుట్టతండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్(జహీరాబాద్): సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని సేడెగుట్ట తండా, సిద్దాపూర్ తండా, గొడిగార్‌పల్లి, పర్వపల్లి, బడంపేట, ఖానాపూర్, కొత్తూర్(కె) గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌తోపాటు రైతుబంధు, పింఛన్ల పెంపు, రూ.400కే గ్యాస్ సిలిండర్, కేసీఆర్ బీమా, ఆరోగ్యశ్రీ రూ.15లక్షలకు పెంపు, అన్నపూర్ణ పథకంలో సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. మాట తప్పని కేసీఆర్ తప్పకుండా ఆ హామీలను నేరవేరుస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను నమ్మొద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి దేవిప్రసాద్, టీఎస్ఐడీసీ చైరన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, నర్సింలు యాదవ్, స్రవంతిరెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎంపీటీసీ సునీత

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గవ్వలపల్లి ఎంపీటీసీ రాతుల సునీత బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. గురువారం రాత్రి చిన్నశంకరంపేట పంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీమన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆమెతో పాటు గవ్వలపల్లి, ఎస్.కొండాపూర్ గ్రామాలకు చెందిన వంద మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, యాదవరావు పాల్గొన్నారు.

## ఒకే దఫాలో 2లక్షల రుణమాఫీ

జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్


మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

ఝరాసంగం(జహీరాబాద్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ వెల్లడించారు. వస్తున్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం కంబాలపల్లి, గుంత మర్పల్లి, నర్సాపూర్, కొల్లూర్, తుమ్మన్‌పల్లి, గంగాపూర్, కప్పాడ్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను పదేళ్లయినా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలు మరోసారి కేసీఆర్ మోసపూరిత మాటలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే 18 ఏళ్ల నిండిన యువతులకు ఎలక్ట్రిక్ వెహికల్, ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా లక్ష ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం అందించనున్నట్లు వివరించారు. ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమావేశంలో నాయకులు హన్మంత్ రావు పాటిల్, నరసింహారెడ్డి, కండెం నర్సింలు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## కాటేసిన కరెంటు తీగలు

విద్యుదాఘాతంతో ముగ్గురు రైతులు మృతి

**ఆరుగాలం కష్టించి పంటలు సాగు చేసే అన్నదాతలను కరెంటు కాటేసింది. గురువారం ఉమ్మడి జిల్లాలో విద్యుదాఘాతంతో ముగ్గురు రైతులు మృత్యువాత పడ్డారు.**


పంచనామా చేస్తున్న పోలీసు

మిరుదొడ్డి (దుబ్బాక): మండల కేంద్రం మిరుదొడ్డిలో గురువారం తెగిపడిన విద్యుత్ తీగ తగిలి ఓ రైతు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సత్తు బాల్‌రెడ్డి (55) వ్యవసాయం చేస్తుంటాడు. ఆయనకు భార్య మణెమ్మ, ఇద్దరు కొడుకులు దినేష్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి ఉన్నారు. మక్కలను ఆరబోయడానికి కుటుంబ సభ్యులతో కలిసి పొలానికి వెళ్లాడు. అక్కడ తెగిపడిన కరెంటు తీగ బాల్‌రెడ్డి కాళ్లకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించారు. మృతుని కొడుకు రాకేష్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపించారు.

**చండి గ్రామంలో..**


పెంటయ్య మృతదేహం

శివ్వంపేట(నర్సాపూర్): విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందిన ఘటన మండల పరిధి చండి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సుందరమొళ్ల పెంటయ్య(55) వ్యవసాయం చేస్తుంటాడు. గురువారం పంటకు నీరు పెట్టేందుకు పొలం వద్దకు వెళ్లాడు. బోరు మోటారుకు కరెంట్ రావడం లేదని పరిశీలిస్తున్న క్రమంలో కిందికి వెలాడుతున్న ఎల్‌టీ విద్యుత్ వైరు తెగి రైతు మీద పడింది. దీంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కొడుకు నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ రవికాంత్‌రావ్ తెలిపారు.

**చల్మెడ గ్రామంలో..**


యాదవరెడ్డి(ఫైల్ )

నిజాంపేట(మెదక్): మండల పరిధి చల్మెడ గ్రామానికి చెందిన రైతు విద్యుదాఘాతంతో మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గజ్జల యాదవరెడ్డి(45) గురువారం తన పొలంలో బోర్ మోటారు సరి చేస్తుండగా కరెంటు వైర్లు తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే పడిపోయాడు. సమీపంలో ఉన్నవారు అతన్ని రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## వేధిస్తున్నారని.. విషం తాగిన పోడు రైతు

మెదక్: అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఓ పోడు రైతు విషం సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన పట్టణంలోని ఫారెస్టు రేంజ్‌కార్యాలయంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. హావేళిఘనపూర్ మండలం గంగాపూర్ తండాకు చెందిన విఠల్ అనే రైతు కొంత కాలంగా అటవీ భూమిని సాగుచేసుకుంటున్నాడు. క్షేత్రస్థాయి సిబ్బంది ముగ్గురు తన వద్ద రూ.2లక్షలు తీసుకుని అడవిలోని కొంత భూమి చూపించారన్నారని బాధితుడు తెలిపాడు. అక్కడ జేసీబీలతో సాగు చేయటంతో మరో రూ.3 లక్షలు ఖర్చు అయిందన్నారు. తీరా అక్కడ వ్యవసాయం చేసుకుంటుంటే కేసు బుక్ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అందుకే తాను విషం తాగినట్లు బాధితుడు చెప్పాడు. కాగా ఈ విషయంపై జిల్లా ఫారెస్టు అధికారి రవి ప్రసాద్ మాట్లాడుతూ, విఠల్‌కు ఈ ఏడాది ఎమ్మెల్యే చేతుల మీదుగా 3 ఎకరాల పోడు పట్టా అందించామని, అతనికి ఇచ్చిన భూమిని సాగు చేసుకోకుండా మరోచోట అడవిలో చెట్లను నరికి చదును చేయటంతో కేసు నమోదు చేశామని చెప్పారు. సిబ్బందికి డబ్బులు ఇచ్చినా అని బాధితుడు బ్లాక్‌మెయిల్ చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డీఎఫ్ఓ తెలిపారు.

# 3 జిల్లాల సింగిడి

సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల పరిధిలోకి హుస్నాబాద్ నియోజకవర్గం

- ఎమ్మెల్యే ఒక్కరే... ముగ్గురు కలెక్టర్లు, ముగ్గురు మంత్రుల ప్రాతినిథ్యం
- ఒక జిల్లా పాలనాపరమైన నిర్ణయాలు మరో జిల్లాకు వర్తించవు
- రాజకీయం, సామాజిక, ఆర్థికపరంగా వ్యత్యాసాలు



హుస్నాబాద్: సామాన్యంగా ఒక నియోజకవర్గం.. ఒకే జిల్లా పరిధిలో ఉంటుంది. కానీ హుస్నాబాద్ మాత్రం విచిత్రంగా మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంది. గతంలో హుస్నాబాద్, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో హుస్నాబాద్ నియోజకవర్గం కరీంనగర్ జిల్లాలో ఉండేది. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో హుస్నాబాద్‌ను మూడు జిల్లాలో పరిధిలో చేర్చారు. తర్వాత హుస్నాబాద్ మండలంలో గ్రామాలు ఎక్కువగా ఉన్నాయని కొత్తగా అక్కన్నపేట మండలాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవలనే కొత్తగా వేలేరు మండలంలోని రెండు గ్రామాలను అక్కన్నపేట మండలంలో చేర్చారు. ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ టౌన్, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలను సిద్దిపేట జిల్లాలో, చిగురుమామిడి, సైదాపూర్ మండలాలను కరీంనగర్ జిల్లాలో, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలను హన్మకొండ జిల్లాలో చేర్చారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మూడు జిల్లాల్లో జరిగే కార్యక్రమాలకు హాజరు కావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గానికి ముగ్గురు కలెక్టర్లతో పాటుగా ముగ్గురు మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్‌రావులు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. నియోజకవర్గానికి సంబంధించి మూడు జిల్లాల కలెక్టర్లు నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హాజరు కావల్సి ఉంటుంది. చూడటానికి, చెప్పుకోవడానికి బాగానే ఉన్నా పాలనాపరంగా ఏ మండలంలో ఏం జరుగుతుందో విశ్లేషించేందుకు కొంత ఇబ్బందిగానే ఉంటుంది.

**అభివృద్ధిలోనూ వ్యత్యాసం**

హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా కూడా వ్యత్యాసం కనబడుతుంది. ఎమ్మెల్యే కోటా కింద వచ్చే నిధులు ఏడు మండలాలకు కేటాయింపు జరుగుతున్నాయి. మంత్రులు కేటాయించే నిధులు వారి వారి పరిధిలో ఉన్న మండలాలకు మాత్రమే చేరుతున్నాయి. ఒకే నియోజకవర్గం, ఒకే జిల్లాలో ఉన్నప్పుడు రాజకీయపరంగా, ఆర్థిక పరంగా పరిస్థితులను అవగతం చేసుకునే అవకాశం ఉంటుంది. జిల్లా, జిల్లాకు రాజకీయ పరిస్థితులు, పాలనాపరమైన నిర్ణయాలు వేర్వేరుగా ఉంటాయి. ఒకే జిల్లా ఉన్నప్పుడు అక్కడి పరిస్థితులకు అనుగుణంగా జిల్లా కలెక్టర్, మంత్రులు పాలనాపరంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఒక జిల్లా తీసుకునే నిర్ణయం మిగితా జిల్లాలకు వర్తించవు. ఉదాహరణకు హుస్నాబాద్‌లో ప్రభుత్వ కార్యాలయ సముదాయం ఇటీవలే ప్రారంభించారు. అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు ఇక్కడి నుంచి విధులు నిర్వహిస్తారు. నియోజకవర్గ కేంద్రం హుస్నాబాద్ కావడంతో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ మొత్తం ఇక్కడి ఆర్డీఓ, ఎన్నికల అధికారి పరిధిలోకి ఏడు మండలాలు వర్తిస్తాయి. మిగితా డివిజన్ పాలనాపరంగా కేవలం సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు మాత్రమే వర్తిస్తుంది. మిగితా మండలాలకు ఆయా రెవెన్యూ డివిజన్ పరిధిలోకి వస్తాయి. దీంతో మూడు జిల్లాల్లో జరిగే కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమంలో వ్యత్యాసం కనపడుతుంది.

## తనిఖీల్లో నగదు పట్టివేత


సిద్దిపేటలో స్వాధీనం చేసుకున్న నగదు

నర్సాపూర్: సరైన ఆధారాలు లేకుండా తీసుకువస్తున్న నగదును సీజ్ చేసినట్లు సీఐ షేక్‌లాల్ మధార్ తెలిపారు. పట్టణంలోని మల్లన్న గుడి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నగరం నుంచి వాహనంలో వస్తున్న నర్ర శ్రీనివాస్ వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకువస్తున్న రూ.74లక్షలను పోలీసులు సీజ్ చేశారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని తుక్కాపూర్ శివారులో గురువారం నిర్వహించిన తనిఖీలో నగదు, స్టీల్ టిఫిన్ బాక్స్‌లు పట్టుకున్నామని ఎస్ఐ లింగం తెలిపారు. రాయపోల్ మండలం చిన్న మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన అవుల దుర్గారెడ్డి ఎలాంటి బిల్లులు లేకుండా టిఫిన్ బాక్స్‌లు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అలాగే తొగుట మండలం రాంపురం గ్రామానికి చెందిన జంగిటి నర్సింలు పత్రాలు లేకుండా రూ.62వేలు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

టేక్మాల్(మెదక్): మండల పరిధి బొడ్మట్‌పల్లి గ్రామ సమీపంలోని చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. నారాయణఖేడ్ నుంచి మెదక్ వైపు ఆటోలో వస్తున్న ఉప్పల నాగభూషణం ఎలాంటి పత్రాలు లేకుండా రూ.1.27లక్షలు తీసుకెళ్తుండగా పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని పోలీసు స్టేషన్ ఎదురుగా గురువారం జహీరాబాద్ పోలీసులు వాహనాల తనఖీలు నిర్వహించారు. ఓ వాహనంలో ఎలాంటి పత్రాలు లేకుండా రూ.27.30 లక్షల నగదును తీసుకెళ్తున్నట్లు గుర్తించి సీజ్ చేశారు.

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధి రాంపూర్ వద్ద నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడకు చెందిన మహ్మద్ అలీ వ్యాపార నిమిత్తం తీసుకెళ్తున్న రూ.80 వేలకు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పోలీసులు సీజ్ చేశారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ పోలీసులు బుధవారం రాత్రి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేటకు చెందిన రమేష్ రూ.2లక్షల 74 వేలు తీసుకుని జగదేవ్‌పూర్‌కు వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధి ముస్త్యాల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద, హనుమాన్ ఆలయ సమీపంలో మొత్తం రూ.4,94,450 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బును ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు అప్పగించారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలో భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.1.90లక్షలు పట్టుకున్నట్లు ఎస్సై తాండ్ర వివేక్ తెలిపారు. హుస్నాబాద్ మీదుగా జనగామ జిల్లాకు వాహనంలో వెళ్తున్న కర్రె నర్సయ్య వద్ద ఈ డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

సిద్దిపేటకమాన్: పట్టణంలో పోలీసుల వాహన తనిఖీల్లో రూ.10.10లక్షల నగదు పట్టుబడినట్లు వన్ టౌన్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. పి.ప్రభాకర్ తీసుకెళ్తున్న రూ.2.70లక్షలు, గోల్డెన్ బేకరీ చౌరస్తా వద్ద మేకల చంద్రారెడ్డి నుంచి రూ.7.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని గురువారం ఇక్రిశాట్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఎలాంటి పత్రాలు లేకుండా రూ.3,43,500 నగదును పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.

## క్లుప్తంగా

### బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్: పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట, ఆరపల్లె చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఈఓకు ఫిర్యాదు

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లన్న దేవాలయంలో టెండర్‌దారులు కొబ్బరికాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని భక్తుడు బత్తిని శివయ్య గురువారం ఆలయ ఈఓకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. కొబ్బరికాయ రూ. 30కే విక్రయించాలనే నిబంధన ఉన్న రూ. 40కి విక్రయిస్తున్నాడని పేర్కొన్నారు. ఈవిషయంపై ఆలయ ఈఓ బాలాజీని వివరణ కోరగా అధిక ధరలకు కొబ్బరికాయ విక్రయిస్తున్న టెండర్ దారునిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే


మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

సిద్దిపేటకమాన్: సబ్బండ వర్గాల మద్దతుతో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేకే రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో కిసాన్ సెల్ నాయకులు కొండం శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, దేవదాస్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

### హామీల అమలులో ప్రభుత్వం విఫలం

గజ్వేల్‌రూరల్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండలం బెజుగామకు చెందిన మాజీ వార్డు సభ్యుడు మల్లేశం గురువారం నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. ఈసందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, కాంగ్రెస్ సేవాదల్ మండల అధ్యక్షుడు శివారెడ్డి, నాయకులు మొనగారి రాజు, నక్క రేగొండ, సర్దార్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు


పార్టీలో చేరిన వారితో పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట): మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు గురువారం జనగామ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

### చికిత్స పొందుతూ కార్మికుడి మృతి


మిథున్ మండల్

వర్గల్(గజ్వేల్): కంట్లో బైక్‌రాడ్ చొచ్చుకుపోయి ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడిన వ్యక్తి చివరకు అసువులు బాశాడు. గౌరారం ఎస్సై విజయభాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 12న వర్గల్ సమీప అనంతకుంట చెరువు కట్ట మీద రెండు బైకులు ఢీకొన్న ఘటనలో కొమురంభీం జిల్లా ఈస్గావ్‌కు చెందిన వలస కార్మికుడు మిథున్ మండల్ (32) కంట్లో బైక్ కిక్‌రాడ్ చొచ్చుకుపోయి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అదేరోజు గాంధీ ఆస్పత్రికి తరలించగా శస్త్రచికిత్స చేసి వైద్యులు రాడ్‌ను తొలగించారు. కోమాలోకి వెళ్లిన కార్మికుడు బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మృతుడి కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## నేత్రపర్వంగా శరన్నవరాత్రోత్సవాలు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లావ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనం ఇవ్వగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్గల్ విద్యాసరస్వతీ క్షేత్రంలో శరన్నవరాత్రోత్సవాలు ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి.


చేర్యాల: అయ్యప్ప ఆలయంలో కుంకుమ పూజలు


కొండపాక: మర్పడ్గ విజయదుర్గా క్షేత్రంలో లక్ష పుష్పాలతో అలంకరణ


దుబ్బాక: ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న యూత్ సభ్యులు


వర్గల్: మహాలక్ష్మిదేవిగా వర్గల్ అమ్మవారు


సిద్దిపేట అర్బన్ మండలం బట్టిరామన్నపల్లిలో శాకంబరిగా కొలువుదీరిన అమ్మవారు


చిన్నకోడూరు: సికింద్లాపూర్‌లో..

## స్థానికేతరుడికి అవకాశం ఇవ్వొద్దు


మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి**

మద్దూరు(హుస్నాబాద్): జనగామలో స్థానికేతరుడికి అవకాశం ఇవ్వొద్దని మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాజ్‌గార్డెన్‌లో మద్దూరు, దూళ్మిట్ట మండలాల కాంగ్రెస్ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో జనగామ ప్రాంతం కీలకపాత్ర పోషించిందన్నారు. కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటీఎంలాగా మారిందన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ తన హయాంలోనే ప్రారంభించామన్నారు. ఎమ్మెల్సీగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏం చేయలేదని, ఎమ్మెల్యేగా గెలిచిన ఎలాంటి ఉపయోగం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీతో పాటు ఆరు గ్యారెంటీలను మూడు నెలల్లో అమలు చేస్తామన్నారు. అనంతరం రిటైర్డ్ ఇరిగేషన్ ఈఈ నారాయణరెడ్డితో పాటు వివిధ గ్రామాలకు చెందిన పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరికొండల్‌రెడ్డి, మద్దూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేక మల్లేశం, దాసరి పద్మారెడ్డి, కనకచంద్రం, రమణారెడ్డి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు


స్ట్రాంగ్ రూం ఏర్పాట్లపై చర్చిస్తున్న పోలీస్ అధికారులు

గజ్వేల్‌రూరల్: శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసీలో స్ట్రాంగ్ రూమ్‌ను గజ్వేల్ ఏసీపీ రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాబోయే సెంట్రల్ ఫోర్స్ అకామిడేషన్ కోసం గజ్వేల్ పట్టణంలోని కోటమైసమ్మ దేవాలయం సమీపంలో గల చాకలి ఐలమ్మ భవనాన్ని పరిశీలించి సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ రంగకృష్ణ, ఆర్ఎస్ఐ రోహిత్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. గురువారం ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు బతుకమ్మ ఆడారు. అలాగే కలెక్టరేట్‌లో అధికారులు సందడి చేశారు.


సిద్దిపేట: మెప్మా ఆధ్వర్యంలో..


గజ్వేల్‌లో ఓ కళాశాల విద్యార్థుల సందడి

## దర్జాగా మట్టి దందా !


రాజీవ్ రహదారిపై టిప్పర్‌లో తరలుతున్న మట్టి

కొండపాక(గజ్వేల్): అక్రమ మట్టిదందా యథేచ్ఛగా సాగుతోంది. మండలపరిధిలోని తిమ్మారెడ్డిపల్లి, కొండపాక గ్రామాల్లోని గుట్టలను తోడేస్తూ అక్రమార్కులు లక్షలు గడిస్తున్నారు. కుకునూరుపల్లి, ముద్దాపూర్, తిప్పారం గ్రామాల శివారులో తవ్వన రిజర్వాయర్ల కాలువల మట్టిని గజ్వేల్ పట్టణ శివారులో వెలుస్తున్న వెంచర్లకు తరలిస్తున్నారు. వెలికట్ట, దుద్దెడ, జప్తినాచారం, కొండపాక, తిమ్మారెడ్డిపల్లి, లకుడారం, మేదినీపూర్, కుకునూరుపల్లి గ్రామ శివారుల్లో రియల్టర్లు వందలాది ఎకరాల్లో తక్కువ ధరకు వ్యవసాయ భూములు కొనుగోలు చేసి వెంచర్లు చేస్తున్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లకు ప్రభుత్వ భూముల్లో మట్టిని తీస్తూ టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. రోజుకు లక్షల రూపాయల్లో అక్రమ మట్టి రవాణా సాగుతున్నా రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు పట్టించుకోవడం లేదనే ప్రచారం సాగుతోంది. నిత్యం రాజీవ్ రహదారిపై సాగుతున్న దందాను పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దందాను అరికట్టాలని కోరుతున్నారు. ఈవిషయమై తహసీల్దార్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదన్నారు. ఇటీవల తిమ్మారెడ్డిపల్లి శివారులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఇటాచీలను తహసీల్దార్ పట్టుకున్నారు. అయితే గడా అధికారి ఫోన్‌తో విడిచిపెట్టి పెట్టినట్లు సమాచారం.

## ఆర్మీ అధికారుల పాత్ర మరువలేనిది


శకుంతల బండార్కర్‌కు మెమొంటో అందజేస్తున్న కమాండెంట్

గజ్వేల్‌రూరల్: దేశ రక్షణలో ఆర్మీ అధికారుల పాత్ర, వారి త్యాగం మరువలేనిదని శౌర్యచక్ర అవార్డు గ్రహీత, లెఫ్టినెంట్ కల్నల్ దివంగత అజిత్ బండార్కర్ సతీమణి శకుంతలా బండార్కర్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో కొనసాగుతున్న ఎన్ఎస్ఐసీ క్యాంపునకు గురువారం హాజరయ్యారు. రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ వైవీకే మోహన్, బ్రిగేడియర్ గోగ్యా, కల్నల్ కేఎస్ రావు, లెఫ్టినెంట్ కల్నల్ జీకే రావుతో పాటు వీగ శుక్లా, సుచరితలతో కలిసి ఆమె మాట్లాడారు. దేశ రక్షణ సమయంలో జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో తన భర్తను కోల్పోయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా తన పిల్లల్లో ఒకరిని ఆర్మడ్ ఫోర్సెస్‌లోని ఆర్మీలో, మరొకరిని నేవీ ఆఫీసర్‌గా తీర్చిదిద్దినట్లు చెప్పారు. దేశ రక్షణలో ఆర్మీ అధికారుల పాత్ర, వారి త్యాగాలను గుర్తుచేస్తూ ఎన్సీసీ కాడెట్ల బాధ్యతను వివరించారు. కార్యక్రమంలో క్యాంపు కమాండెంట్ కల్నల్ సునీల్ అబ్రహం, క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ పీఎస్ నందా, లెఫ్టినెంట్ కల్నల్ పీఎం రావు, లెఫ్టినెంట్ కల్నల్ పినాకి, లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ జైస్వాల్, ఎన్సీసీ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని తొలగించకపోతే చర్యలు


మట్టిని పరిశీలిస్తున్న ఆర్ఐ రాజేందర్‌రెడ్డి తదితరులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని కుడిచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో కొందరు ట్రాక్టర్లతో మట్టి పోస్తున్నారని స్థానికులు రెవెన్యూ, ఐబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్ఐ రాజేందర్‌రెడ్డి వెంటనే అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే అక్కడ కొన్ని ట్రిప్పుల మట్టి పోసి ఉంది. రెవెన్యూ అధికారులు వచ్చిన విషయం తెలుసుకున్న ట్రాక్టర్ల యజమానులు మట్టి తేవడం నిలిపివేశారు. పరిశీలించిన ఆర్ఐ ఎఫ్‌టీఎల్ అంశం ఐబీ అధికారుల పరిధిలో ఉండడంతో విషయం వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు ఐబీ డీఈ శ్యాం, జేఈ నర్సింహులుతో కలిసి వచ్చి పరిశీలించారు. అనంతరం డీఈ మాట్లాడుతూ.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో మట్టి పోయడం చట్ట రీత్యా నేరమన్నారు. శుక్రవారం ఉదయం వరకు మట్టిని తొలగించకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 'యుద్ధభేరి'ని విజయవంతం చేయండి


మాట్లాడుతున్న రాజమల్లయ్య

దుబ్బాక: అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలని నవంబర్ 5వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే యుద్ధభేరి సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిని రాజమల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని, డప్పు, చెప్పు వృత్తిదారులకు రూ. 4 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, చంద్రం, నర్సింలు, రమేష్, రాజు, ప్రశాంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరుబాట: ఏఐవైఎఫ్

అక్కన్నపేట(హుస్నాబాద్): గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతితో పాటు విద్య, వైద్యం ఉపాధి హక్కుల కోసం పల్లెల్లో యువత పోరుబాట పట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. అక్కన్నపేట మండల కేంద్రంలో ఈనెల 29, 30 తేదీలలో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనేక ప్రభుత్వశాఖల్లో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బిచ్చాల శ్రీనివాస్, నాయకులు రణధీర్, అశోక్, రమేష్, సాయిరాం, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

◆ **ఎన్నికల నిబంధనలు పాటించాలి**

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టె, కించపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

◆ **సన్మానం**



చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో పోలీస్‌శాఖ నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరంలో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగాలు పొందిన యువతీ యువకులకు గురువారం సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్ సన్మానించారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు, శిబిరం నిర్వాహకులను అభినందించారు.

◆ **వృత్తివిద్యా కోర్సులతో ఉపాధి**

బెజ్జంకి(సిద్దిపేట): వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలుంటాయని టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్‌కౌర్ తెలిపారు. బెజ్జంకి శివారులోని ఎల్లంపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 10 రోజుల ఇంటర్న్‌షిప్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు.

◆ **నూతన కార్యవర్గం**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): శ్రీసహజానంద సమాజం (గీతా భవనం) నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మురంశెట్టి నాగలింగం, అధ్యక్షుడిగా చీకోటి నాగేందర్, ఉపాధ్యక్షులుగా గట్టు రవీందర్, అయిత బాల్ రాజేశం, కార్యదర్శిగా రాజోలి సోమలింగం, తదితరులను ఎన్నుకున్నారు.

◆ **దుస్తుల పంపిణీ**



సిద్దిపేటజోన్: బతుకమ్మ పండుగ సందర్భంగా 33వ వార్డు కౌన్సిలర్ తస్లీమ్ మోహిజ్ ఆధ్వర్యంలో గురువారం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే రూ. వెయ్యి చొప్పున నగదు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్‌కు రాజీనామా**

మద్దూరు(హుస్నాబాద్): రేబర్తి పీఏసీఎస్ మాజీ చైర్మన్ రమేష్‌రెడ్డి గురువారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 15 ఏళ్లుగా పార్టీ అభివృద్ధికి ఎంతో సేవ చేశానని, పార్టీలో తగిన గౌరవం లభించడం లేదన్నారు. త్వరలోనే ఏ పార్టీలో చేరేది తెలియజేస్తానని పేర్కొన్నారు.

◆ **'ఎమ్మెల్యేను నిలదీయండి'**

మద్దూరు(హుస్నాబాద్): అక్కన్నపేట మండలంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను గ్రామాల్లో నిలదీయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

◆ **సెల్‌ఫోన్ అప్పగింత**



చేర్యాల(సిద్దిపేట): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను 'సీఈఐఆర్' టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎస్ఐ మాట్లాడుతూ.. పట్టణకేంద్రానికి చెందిన గందమాల రవి తన వీఓ కంపెనీ ఫోన్‌ను గత జూన్ 20వ తేదీన పోగొట్టుకున్నాడు. సంబంధిత వెబ్‌సైట్‌లో ఐఎంఈఐ నంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశాడు. ఫోన్ దొరికిన వ్యక్తి సెల్‌ఫోన్‌లో సిమ్ కార్డు వేయగానే వెబ్‌సైట్ ద్వారా వివరాలు స్థానిక పోలీసులకు చేరాయి. వెంటనే వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు.

## క్లుప్తంగా

### మాజీ ఎంపీటీసీ ఇంట్లో చోరీ



శాకయ్య ఇంట్లో చిందరవందరగా పడి ఉన్న వస్తువులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లిలో మాజీ ఎంపీటీసీ శాకయ్యతోపాటు ఐదుగురి ఇళ్లలో గురువారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. తాళం వేసిన ఇళ్లు లక్ష్యంగా మూడు రోజులుగా చోరీలు జరుగుతుండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి మాజీ ఎంపీటీసీ శాఖయ్య తన పాత ఇంటి వద్ద పడుకున్నాడు. మరో ఇంటి వద్ద అతడి కొడుకు ఉండగా, రాత్రి కంపెనీలో డ్యూటీకి వెళ్లాడు. శాఖయ్య ఉదయం లేచి చూసే సరికి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న తులంన్నర బంగారం, అర తులం కమ్మలు, 35 తులాల వెండి కడియాలు, 25 తులాల పట్టగొలుసులు చోరీకి గురయ్యాయి. దీంతోపాటు గ్రామానికి చెందిన బైండ్ల చిన్న రాయగిరి, సంగని రాజు, చిప్పల్‌తుర్తి శ్రీను ఇంట్లో సైతం తాళం పగులగొట్టి చోరీ చేశారు. రెండు రోజులు కిందట గ్రామానికి చెందిన చాకలి బుచ్చమ్మ, యాదయ్య, చల్ల పాపయ్య, నీలబోయిన మల్లయ్య ఇంట్లో చోరీ జరగగా పోలీసులు కేసుమోదు చేసి క్లూస్‌టీంతో విచారణ చేపట్టారు. మరుసటి రోజు బండమీది ఎల్లాగౌడ్, సాలె యశోద ఇంటి తాళాలు సైతం పగులగొట్టి చోరీ చేశారు.ఈ విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వరుస చోరీలతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

### క్రీడల్లోనూ రాణించాలి

ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్రీనివాస్‌గుప్తా

తూప్రాన్: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని తెలంగాణ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న 10వ రాష్ట్ర స్థాయి సీనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి 18 పురుషుల జట్లు పాల్గొంటున్నాయన్నారు. మూడు రోజుల్లో లీగ్ కం నాక్ ఔట్ పద్ధతిలో క్రీడలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు కోడిప్యాక నారాయణ గుప్త తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శోభన్‌బాబు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధి టోర్నమెంట్ అబ్జర్వర్ నాగరాజు, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కోశాధికారి రేణుక, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు జరిగిన పోటీల్లో ఆతిథ్య మెదక్ జట్టు భూపాలపల్లి జట్టుపై 8–0, మహబూబ్ నగర్ జట్టు మంచిర్యాల జట్టుపై 7–0, కరీంనగర్ జట్టు ఆదిలాబాద్ జట్టుపై 9–2 తేడాతో విజయం సాధించాయి.

### 'కోడ్' ఉల్లంఘిస్తే చర్యలు

అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్ రూరల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార వాహనాలకు అనుమతులు పొందిన తరువాతే సౌండు బాక్సులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజల ఇళ్లపై బ్యానర్లు ఏర్పాటు చేయరాదని, ఒకవేళ బ్యానర్లు ఏర్పాటు చేయాల్సి వస్తే ఆ ఇంటి యజమాని పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఇళ్ల గోడలపై ఏ పార్టీకి సంబంధించిన రాతలు ఉండరాదని ఆదేశించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### కొబ్బరి కాయల విక్రయానికి వేలం

అనంతగిరి గుట్ట ఆలయానికి రూ.4.58 లక్షల ఆదాయం

అనంతగిరి: వికారాబాద్ సమీపంలోని అనంతగిరి గుట్ట ఆలయంలో కొబ్బరి కాయలు, దీపారాధన సామగ్రి విక్రయించేందుకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సత్యనారాయణ రూ.4.58 లక్షలకు వేలం దక్కించుకున్నట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మధుబాబు తెలిపారు. నవంబరు 14 నుంచి డిసెంబరు 13వ తేదీ వరకు వ్యాపారం చేసుకునేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్, ధర్మకర్త పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# సంచలనాల కేంద్రం గజ్వేల్

- రాష్ట్రంలోనే ప్రత్యేక నియోజకవర్గంగా గుర్తింపు
- 1952 నుంచి ఇప్పటివరకు 16 అసెంబ్లీ ఎన్నికలు
- 2014 తర్వాత కేసీఆర్ 'ఇలాకా'గా ఆవిర్భావం
- గజ్వేల్ నియోజకవర్గ ముఖచిత్రం

**సంచలన రాజకీయాలకు గజ్వేల్ ఆది నుంచి కేంద్రబిందువుగా మారుతోంది. మరోవైపు ప్రజా ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తూ దేశంలోని అన్ని ప్రాంతాల వారు నివసించే వైవిధ్య భరిత 'ఇలాకా'గా గుర్తింపు సాధించింది. ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికలతో కలుపుకొని పదహారుసార్లు అసెంబ్లీ ఎన్నికల జరగ్గా.. ప్రతి ఎన్నికలో ఏదో ఒక ప్రత్యేకత చోటుచేసుకున్నది. – గజ్వేల్**

గజ్వేల్, తూప్రాన్, మనోహరాబాద్, ములుగు, వర్గల్, మర్కూక్, జగదేవ్‌పూర్, కొండపాక, కుకునూర్‌పల్లి మండలాలతో కూడుకొని ఉన్న గజ్వేల్ నియోజవర్గం ఉమ్మడి వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల సరిహద్దున ఉన్నది. అందువల్ల ఈ మూడు జిల్లాల సంస్కృతి ఈ ప్రాంతంలో విస్తరించింది. ప్రత్యేకించి గ్రేటర్ హైదరాబాద్‌ను ఆనుకొని ఉండటం వల్ల ఇక్కడ కూడా నగర వాతావరణం కనిపిస్తున్నది. ఈ నియోజవర్గంలో 179 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దశాబ్దాలుగా ఈ ప్రాంతం ప్రజా ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్నది. ప్రత్యేకించి ప్రత్యేక రాష్ట్ర ప్రజాస్వామిక ఆకాంక్షతో సాగిన తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంతం పోషించిన పాత్ర చిరస్థాయిగా నిలిచిపోయింది. కాగా ఈ నియోజకవర్గం భిన్న సంస్కృతులకు నిలయంగా మారింది. నియోజకవర్గంలోని క్లాకల్ పారిశ్రామిక ప్రాంతంలో దేశంలో ఉన్న వివిధ మతస్తులు, సంప్రదాయాలు కలిగిన వారు నివాసముంటున్నారు.

**గంగాపూర్‌కు ప్రత్యేకత..**

ములుగు మండలంలోని గంగాపూర్‌కు ప్రత్యేకత ఉంది. ఈ గ్రామంలో సుమారు 60కిపైగా సిక్కుల కుటుంబాలున్నాయి. వీరి కుటుంబాల్లో ఎక్కువ మంది దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరి సేవలందించడం విశేషం. ఇదిలావుంటే గజ్వేల్ పట్టణంలో గుజరాతీలు, కేరళవాసులు పెద్ద ఎత్తున స్థిర పడ్డారు. కేరళ వాసులు జరుపుకునే 'ఓనమ్ ఉత్సవాలు' ఇక్కడ ప్రతిఏటా ఘనంగా జరుగుతాయి. గుజరాతీలు సైతం తమ సంప్రదాయ పండుగలు నిర్వహిస్తారు. వీరంతా ఇక్కడి ప్రజలతో ఆత్మీయుల మాదిరి కలిసిపోయారు. 1952లో ఆవిర్భవించిన ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికలతో కలుపుకొని ఇప్పటివరకు 16సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇక్కడ గెలిచిన పార్టీయే అధికారంలోకి రావడం ఆనవాయితీగా వస్తున్నది.

**స్థానికేతరులకు పట్టం**

1952లో ఎమ్మెల్యేగా గెలిచిన పెండెం వాసుదేవ్, 1957లో ద్విసభ్య నియోజకవర్గంగా ఉన్న సమయంలో పనిచేసిన జేబీ. ముత్యాలరావు, ఆర్. నర్సింహారెడ్డి, 1983లో గెలుపొందిన అల్లం సాయిలు, 1985లో ఎమ్మెల్యేగా పనిచేసిన సంజీవరావు, 1989, 2004లలో పనిచేసిన డాక్టర్ జే.గీతారెడ్డి, 1994లో పనిచేసిన డాక్టర్ జి.విజయరామారావు, 1999లో పనిచేసిన సంజీవరావులు స్థానికేతరులే. స్థానిక నాయకత్వం బలంగా లేదనే కారణంతో అప్పట్లో గజ్వేల్‌లో కాంగ్రెస్, టీడీపీ రాజకీయాలను శాసించిన ఇక్కడి నేతలు స్థానికేతర నాయకులను 'బరి'లోకి దింపి గెలిపించారు. తమ ఆధిపత్యాన్ని చాటుకోవడడానికి ఇలా చేశారు. తమ మాట వినకుంటే ఈసారి ఎమ్మెల్యే పనిచేసిన వారిని..వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిత్వం దక్కకుండా చేయడం సహజంగా చోటుచేసుకునేది. అందువల్లే ఈ నియోజకవర్గం సంచలనాలు కేంద్రబింధువైంది.

**కేసీఆర్ 'ఇలాకా'గా ..**

2014 ఎన్నికల్లో ఈ నియోజకవర్గాన్ని సెంటిమెంట్‌గా ఎంచుకున్న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనుకున్న విధంగానే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దారు. 2014ఎన్నికల్లో మొత్తం 1,99,062ఓట్లు పోలవగా, ఇందులో కేసీఆర్ 86,372 ఓట్లను దక్కించుకున్నారు. టీడీపీకి చెందిన తన సమీప ప్రత్యర్థి వంటేరు ప్రతాప్‌రెడ్డిపై 19218 ఓట్ల మెజార్టీని సాధించారు. ప్రతాప్‌రెడ్డికి మొత్తం 67,154 ఓట్లు దక్కాయి. ఇదిలావుంటే మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి కేవలం 33,998 ఓట్లకే పరిమితమయ్యారు. 2018 ఎన్నికల్లో కేసీఆర్‌కు 1,25,444 ఓట్లు దక్కాయి. సమీప ప్రత్యర్థి వంటేరు ప్రతాప్‌రెడ్డి 67,154 ఓట్లు వచ్చాయి. ఈ లెక్కన కేసీఆర్‌కు 58,290ఓట్ల మెజార్టీ దక్కింది. వంటేరు ప్రతాప్‌రెడ్డి సైతం 2018లో ఓటమి తర్వాత బీఆర్ఎస్‌లో చేరడంతో ప్రస్తుత ఎన్నికల్లో భారీ మెజారిటీపై అంచనాలున్నాయి.

**నియోజకవర్గంలో ఓటర్లు**

నియోజకవర్గంలోని గజ్వేల్, జగదేవ్‌పూర్, కొండపాక–కుకునూర్‌పల్లి, మనోహరాబాద్, మర్కూక్, ములుగు, తూప్రాన్, వర్గల్ మండలాల్లో మొత్తం 2,56,639 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 1,28,848 మంది, పురుషులు 1,27,784 మంది ఉన్నారు.

గజ్వేల్ పట్టణం



**ఇప్పటివరకు పనిచేసిన ఎమ్మెల్యేలు, పార్టీలు**

| సంవత్సరం | శాసన సభ్యుడి పేరు | పార్టీ |
|---|---|---|
| 1952 | పెండెం వాసుదేవ్ | పీడీఎఫ్ |
| 1957 | జేబీ.ముత్యాలరావు<br>ఆర్. నర్సింహ్మారెడ్డి | కాంగ్రెస్ |
| 1958 (ఉప ఎన్నిక) | ఆర్.నర్సింహ్మారెడ్డి | కాంగ్రెస్ |
| 1962 | గజ్వేల్ సైదయ్య | కాంగ్రెస్ |
| 1967 | గజ్వేల్ సైదయ్య | కాంగ్రెస్ |
| 1972 | గజ్వేల్ సైదయ్య | కాంగ్రెస్ |
| 1978 | గజ్వేల్ సైదయ్య | కాంగ్రెస్ |
| 1983 | అల్లం సాయిలు | టీడీపీ |
| 1985 | బీ.సంజీవరావు | టీడీపీ |
| 1989 | డాక్టర్ జే.గీతారెడ్డి | కాంగ్రెస్ |
| 1994 | డాక్టర్ విజయరామారావు | టీడీపీ |
| 1999 | సంజీవరావు | టీడీపీ |
| 2004 | డాక్టర్ జే.గీతారెడ్డి | కాంగ్రెస్ |
| 2009 | తూంకుంట నర్సారెడ్డి | కాంగ్రెస్ |
| 2014 | కే. చంద్రశేఖర్‌రావు | టీఆర్ఎస్ |
| 2018 | కే. చంద్రశేఖర్‌రావు | ప్రస్తుతం కొనసాగుతున్నారు |

### కల్లబొల్లి మాటలతో మోసగిస్తున్న ఎమ్మెల్యే

జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రామాయంపేట(మెదక్): కల్లబొల్లి మాటలతో దుబ్బాక బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలను మోసగిస్తున్నారని నార్సింగి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బాబు, గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తాను చేయని పనులను సైతం చేసినట్లు చెప్పుకోవడం ఎమ్మెల్యేకు తగదన్నారు. జాతీయ రహదారిపై తూప్రాన్, జప్తి శివునూర్‌వద్ద ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి శ్రమకోర్చి బ్రిడ్జిలు మంజూరు చేయించగా, తానే మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఎంపీ పలు అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తిచేయించగా, తానే చేయించినట్లు చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన స్థాయిని మరిచి తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం తథ్యమన్నారు. నార్సింగి ఉప సర్పంచ్ యోగి, నర్సంపల్లి తండా సర్పంచ్ చత్రియా నాయక్, ఎంపీటీసీ సత్యనారాయణ, సీనియర్ నాయకులు శ్రీపతిరావు, ఆకుల మల్లేశంగౌడ్, సత్యం, తండా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాషా, రబ్బాని, మన్నె యాదగిరి తదితరులున్నారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా



పూలకుండీలను తీర్చిదిద్దుతూ..

అదే ఉత్సాహం..అంతే ఉల్లాసం. పని పాటలో నవోదయ విద్యార్థి లోకం. బ్యాగ్‌లెస్ డే నాలుగోరోజు గురువారం శిక్షణ పొందుతూనే పనిలో మునిగితేలారు. గేటు వద్ద గోడలకు రంగులేశారు. బొమ్మలను డ్రాయింగ్ చేశారు. విద్యాలయ ఆవ రణలో పూల మొక్కలు నాటారు. మట్టి ముద్దను అందమైన ఆకృతితో కూడిన బొమ్మలుగా తీర్చిదిద్దుతూ తమలో సృజనకు మెరుగులు దిద్దారు. రో జంతా ఆటలు, పాటలతో మానసికో ల్లాసం పొందగా, ప్రముఖ న్యాయవాది, ఫ్యా మిలీ కౌన్సిలర్ లక్ష్మీ లహరి విద్యార్థులకు కెరీర్ అండ్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు.

– వర్గల్(గజ్వేల్)



గోడలకు రంగులు, బొమ్మలు వేస్తున్న విద్యార్థులు

# చాంపియన్ తోర్నాల

- బాలికల విభాగంలో విజేత
- ముగిసిన రాష్ట్రస్థాయి వ్యవసాయ పాలిటెక్నిక్ క్రీడలు

జగిత్యాల అగ్రికల్చర్: జగిత్యాలలోని పొలాస వ్యవసాయ పరిశోధన స్థానంలో మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ వర్సిటీ ఉన్నతాధికారులు హాజరయ్యారు. విజేతలకు బహుమతులు అందించారు.

**బాలికల విభాగంలో తోర్నాల జట్టు**

బాలికల విభాగంలో సిద్దిపేట జిల్లా తోర్నాల జట్టు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించింది. త్రోబాల్, టెన్నికాయిట్, లాంగ్‌జంప్‌లో మొదటి బహుమతి, బ్యాడ్మింటన్, డిస్కస్ త్రో, షాట్‌పుట్, జావెలిన్‌త్రో, 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్, 400 రిలే పరుగు పందెంలో రెండో బహుమతి సాధించారు. బాలుర విభాగంలో 400 మీటర్ల రిలేలో మొదటి బహుమతి, జావెలిన్ త్రో, 200మీ రన్నింగ్‌లో మూడో స్థానం సాధించారు.

**బాలుర విభాగంలో పాలెం జట్టు**

బాలుర విభాగంలో ఓవరాల్ చాంపియన్‌గా నాగర్‌కర్నూల్ జిల్లాలోని పాలెం జట్టు సాధించింది. ఈ జట్టు షాట్‌పుట్, జావలిన్ త్రో, లాంగ్ జంప్, టేబుల్ టెన్నిస్‌లో ప్రథమస్థానంలో నిలిచింది. డిస్కస్‌త్రో, షటిల్, బ్యాడ్మింటన్, 100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో రెండోస్థానం సాధించింది. చెస్, 4 మీటర్ల రిలే విభాగంలో మూడో బహుమతి సాధించారు. బాలికల జట్టు టేబుల్ టెన్నిస్‌లో రెండోస్థానం, 100 మీటర్లు, 4 మీటర్ల రిలే విభాగంలో మూడో బహుమతి, క్విజ్, పాటల పోటీల్లో రెండోస్థానం, ముగ్గుల పోటీల్లో రెండో స్థానం, పాటల పోటీలో మొదటి స్థానంలో నిలిచింది.



బాలికల విభాగంలో ఓవరాల్ చాంపియన్ తోర్నాల జట్టు

**పలు విభాగాల్లో ఆతిథ్య జట్టు ప్రతిభ**

ఆతిథ్య జగిత్యాల జట్టు పలు విభాగాల్లో ప్రతిభ చాటింది. బాలికల విభాగంలో క్యారమ్స్, టెన్నికాయిట్, 200 మీటర్ల రన్నింగ్ డ్యాన్స్‌లలో రెండో బహుమతి, బ్యాడ్మింటన్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, షాట్ పుట్, రంగోళిలో మొదటి బహుమతి సాధించారు. బాలుర విభాగంలో బ్యాడ్మింటన్, ఉపన్యాస పోటీలో మొదటి బహుమతి, టేబుల్ టెన్నిస్, లాంగ్‌జంప్‌లో రెండో బహుమతి పొందారు.

**నైపుణ్యాలు ఉంటేనే గుర్తింపు**

విద్యార్థి దశ నుంచే నైపుణ్యంపై దృష్టి సారించాలని, అప్పుడే గుర్తింపుతోపాటు ఉపాధి లభిస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ డీన్ డాక్టర్ సీమా అన్నారు. క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. చదవు, ఉన్నత ఉద్యోగం మాత్రమే జీవితానికి సరిపోదని, సంస్కారంతోపాటు అదనపు రంగంలో ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. స్థానిక పాలిటెక్నిక్ డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ వ్యవసాయ కోర్సులతో ఉపాధి పొందడంతోపాటు రైతులకు సేవ చేయాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వ్యవసాయ వర్సిటీ క్రీడల పరిశీలకులు సురేష్ అన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలను చాలెంజ్‌గా తీసుకోవాలన్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ భారతినారయణ్ భట్ మాట్లాడుతూ క్రీడల్లో మరింతగా రాణించేందుకు రాష్ట్ర స్థాయి క్రీడలు ఉపయోగపడతాయన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గజ్వేల్‌లో మూడోసారి పోటీ చేస్తున్న కేసీఆర్ లక్ష ఓట్లకుపైగా మెజారిటీని సాధించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ధర్మారెడ్డిపల్లి శోభా గార్డెన్స్‌లో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చొరవ ఫలితంగా గజ్వేల్ నేడు అభివృద్ధికి నమూనాగా మారిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఏకగ్రీవ తీర్మాన కాపీని అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

అనంతరం గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తున్న కేసీఆర్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని రిటైర్డ్ ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఏకగ్రీవ తీర్మాన కాపీని అందజేశారు.

# మున్సిపల్ సర్వేయర్ రియల్ ఏజెంట్

మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గీత

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ మున్సిపల్ సర్వేయర్ రియల్ వ్యాపారులకు ఏజెంట్‌గా మారి పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని సీఐటీయూ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గీత ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని హమాలీ కాలనీ భగత్ సింగ్ నగర్‌లో ఈనెల 9వ తేదీన గుడిసెలపై దాడి చేసి కూల్చివేయడంతో నష్టపోయిన మహిళలతో కలిసి బతకమ్మలు పేర్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల గుడిసెలు కూల్చడం దారుణం అన్నారు. మున్సిపల్ సర్వేయర్, కమిషనర్‌లు రియల్ వ్యాపారులకు ఏజెంట్లుగా మారారని మండిపడ్డారు. రియల్ వ్యాపారులు జిల్లా కేంద్రంలో అడ్డూ అదుపు లేకుండా ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తూ వెంచర్ వేస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ లేఅవుట్ ప్రకారం.. పట్టాల ప్రకారం పేదలకు పొజిషన్ చూపించి, ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహిళా కన్వీనర్ నాగమణి, రామవ్వ, కమల, యాదమ్మ, అంజమ్మ, రాజమణి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మలను తయారు చేస్తున్న మహిళలు

# జిల్లా స్థాయి కబడ్డీ విజేత 'పాపన్నపేట'



మొదటి బహుమతి అందుకుంటున్న పాపన్నపేట టీమ్ సభ్యులు

పాపన్నపేట(మెదక్): మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ముగిశాయి. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో భిక్షపతి, అఫ్జల్, యాదగిరిల జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహించారు. 52 జట్లు పోటీల్లో పాల్గొనగా మొదటి బహుమతి పాపన్నపేట, ద్వితీయ బహుమతి కొండాపూర్, తృతీయ బహుమతి కొడుపాక టీమ్‌లు గెలుచుకున్నాయి. జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాజు, సోమశేఖర్, వెంకటేశ్, యాదగిరి, దుర్గాదాస్, మనోహర్, నారాగౌడ్, నయీమొద్దీన్, పీఈటీలు, రమేశ్, రాజు, కుమార్, సాయిలు పాల్గొన్నారు.

### పేదల పార్టీ కాంగ్రెస్

డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

పరిగి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు టీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం గండీడ్ మండలం జిన్నారం గ్రామానికి బీఆర్ఎస్ నాయకులు టీఆర్‌ఆర్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పేదల పార్టీ అన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేసేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలే అని పేర్కొన్నారు. ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు.

# వృథాగా సాగునీరు

- నాణ్యత కొరవడిన ట్యాంక్‌బండ్ పనులు
- ఆందోళన చెందుతున్న రైతులు

కౌడిపల్లి(నర్సాపూర్): స్థానిక పెద్దచెరువు అలుగు వద్ద మెట్లకింద లీకేజీతో నీరంతా వృథాగా పోతోంది. అయినా పట్టించుకునే వారు కరువైయ్యారు. మినీ ట్యాంక్ బండ్ మరమ్మతుల పనుల్లో నాణ్యత లేకపోవడం వల్లే సాగునీరంతా వృథాగా పోతుందని గ్రామస్తులు, రైతులు వాపోతున్నారు. పెద్దచెరువు 765డి జాతీయ రహదారి పక్కన ఉంది. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకంలో భాగంగా మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.4 కోట్లు కేటాయించారు. మాసయపేట నర్సింగారావ్ కాంట్రాక్ట్ పనులు చేపట్టి కట్టవెడల్పు, అలుగు నిర్మాణం తదితర పనులు చేపట్టారు. 33 ఏళ్ల తరువాత 2016లో ఒకసారి, తిరిగి ఏడు ఏళ్లకు మరొకసారి పనులు చేసినా ఇటీవల వర్షాలు సమృద్ధిగా కురవడంతో రెండు సార్లు అలుగు పారింది. దీనితో అలుగు వద్ద మెట్ల కింద నుంచి లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతోంది. చెరువు తూము నుంచి నీరు విడుదల చేయనప్పటికీ ఒక అడుగు మేర నీరు వృథాగా పోయింది. ఆ నీరంతా ఉంటే వేసవి పంటకు రైతులకు ఎంతో ఉపయోగపడేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ఐబీ డిప్యూటీ ఈఈ జగన్నాథంను వివరణ కోరగా కౌడిపల్లి పెద్ద చెరువువద్ద నీరు లీకేజీ అవుతున్న విషయం తమ దృష్టికి రాలేదని, పరిశీలించి త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని స్పష్టంచేశారు.



అలుగువద్ద వృథాగా పోతున్న నీరు